***RELEASED FROM***

***CPI(M) State Office***

H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
**తేది : 01 అక్టోబర్, 2020.**

## పోలీసు నిర్బంధానికి ఖండన

కరోనా ఫలితంగా గత ఆరునెలలుగా ఉపాధిలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న వేలాది మంది భవన నిర్మాణ కార్మికుల ఖాతాల్లో ఐదు వేల రూపాయలు జమచేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి దారి మళ్లించిన 425 కోట్ల రూపాయలు తిరిగి జమచేయాలని తదితర డిమాండ్లతో శాంతియుతంగా తలపెట్టిన ఆందోళనను పోలీసులు భగ్నం చేయడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

కోవిడ్ నిబంధనలను పాటిస్తూ ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలపడానికి కూడా అనుమతి ఇవ్వకుండా పోలీసులు నిరాకరించడం గర్హనీయం. అంతేగాకుండా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, సిఐటియు నాయకులు సిహెచ్. బాబూరావు లను గత రాత్రి నుండి హౌస్ అరెస్టు చేయడాన్ని అలాగే ఎఐటియు రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్‌ను ఆఫీసు నుండి, ఎఐటియుసి నాయకులు తాతయ్యను హౌస్ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను ఆదుకునేందుకు నెలకు రూ. 10వేల చొప్పున ఇవ్వాలని అదేవిధంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డునుండి దారి మళ్ళించిన నిధులను వెంటనే జమచేయాలని కోరుతున్నాము. ఈ రోజు ఆందోళన సందర్భంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాము.

Ramakrishna
**(కె.రామకృష్ణ)**
సిపిఐ

**(పెనుమల్లి మధు)**
సిపిఐ(యం)

సం/-
**(వై.సాంబశివరావు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

J. Kishore Babu
**(జాస్తి కిషోర్‌బాబు)**
సిపిఐ(యంఎల్)

**(కాటం నాగభూషణం)**
యంసిపిఐ(యు)

సం/-
**(బి.బంగార్‌రావ్)**
సిపిఐ(యంఎల్) లిబరేషన్

సం/-
**(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

**(బి.ఎస్. అమర్‌నాథ్)**
యస్‌యుసిఐ(సి)

**(పి.వి.సుందరరామరాజు)**
ఫార్వర్డ్‌బ్లాక్

**(జానకి రాములు)**
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ